ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 18 సంచిక: 138 | బుధవారం, 02 ఏప్రిల్ 2024 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com

# ఆందోళనలు.. 02 అరెస్టులు..

## హెచ్సీయూలో కొనసాగుతున్న విద్యార్థులు నిరసన
## యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు ప్రతిపక్షాల యత్నం
## అరెస్టు చేసిన పీఎస్ లకు తరలించిన పోలీసులు







### పర్యావరణ విధ్వంసానికి
## పాల్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

భూములను అమ్ముకొని వేల కోట్లు దండుకోవాలని చూస్తున్నారు
400 ఎకరాలు అటవీ పరిధిలోకి వస్తుంది
కాంగ్రెస్ ప్రభుత్వం కోర్ట్ ధిక్కారణకు పాల్పడుతుంది
కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



2

## విధ్వంసమే మీ ఏకైక
# నినాదం..

### హెచ్‌సీయూ వ్యవహారంలో రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం
### ప్రభుత్వం రియల్ ఎస్టేట్ ఏజెంటులా మారింది
### హెచ్‌సీయూలో ప్రభుత్వ వ్యవహారం పై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్ ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**

తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రణరంగాన్ని తలపిస్తోంది. విద్యార్థుల ఆందోళనలతో విశ్వవిద్యాలయం దద్దరిల్లుతోంది. ఈ మేరకు యూనివర్సిటీ వ్యవహారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహార శైలిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు తీవ్రంగా స్పందించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. మీ సమర్థన? అభివృద్ధా? ప్రభుత్వ భూమా? మీది ప్రభుత్వమా లేక బుల్డోజర్ కంపెనీనా?! మీరు ఎన్నికైన ప్రతినిధినా లేక రియల్ ఎస్టేట్ ఏజెంట్‌నా?! అంటూ ప్రశ్నించారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం! నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి? మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన

...మిగతా 2లో





### పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకే
## సన్న బియ్యం పంపిణీ

- పేదలకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేతమైన నిర్ణయం
- సన్న బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించింది : కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

2

## తాగు, సాగునీటికి దోకా లేదు..
## క్లారిటీ ఇచ్చిన మంత్రి పొన్నం
### నీటి నిల్వలు – గణాంకాలతో స్పష్టత

**హైదరాబాద్ ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**

తాగునీటి సరఫరా అంశాన్ని రాజకీయం చేయడం అసంతృప్తికరమని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని

...మిగతా 2లో





### "వక్ఫ్ బిల్లు" పాస్ అవుతుందా..
## బీజేపీ, ఇండీ కూటమి బలాబలాలు ఎంత..?

- పార్లమెంట్ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లు..
- అడ్డుకునేందుకు ప్రతిపక్షాల వ్యూహాలు..
- ఎన్డీయే, ఇండియా కూటమి బలాబలాలు ఇవే..

2

## విద్యార్థుల ఆందోళన..
## హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

- ప్రియాంక గాంధీ భర్త కోసమే భూముల అమ్మకం?
- కోదండ రామ్ రెడ్డికి కళ్లు కనిపించడం లేదా?
- ఈ భూములను రాబర్ట్ వాద్రా కోసమే అమ్ముతున్నావా?
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ప్రశ్నలు



2

### హైదరాబాద్‌లో విదేశీ యువతిపై
## అత్యాచారం..

సెలవుల కోసం
ఇండియాకు వచ్చిన విదేశీ యువతి
షాపింగ్ కోసం
క్యాబ్ ని బుక్ చేసుకున్న
విదేశీ యువతి, యువకుడు
మీర్ పెట్ పరిధిలో ఫ్రెండ్స్ ఇంట్లో స్టే
చేస్తున్న విదేశీ యువతి, యువకుడు

2

## వదిలిపెట్టే సమస్యే లేదు..

- మార్చి 31 వరకు ఇస్తానన్న మాట తుంగలో తొక్కారు
- సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ధ్వజం



2

## హెచ్‌సీయూ పరిణామాలపై
## మంత్రులతో సమీక్షించిన సీఎం

- తాజా పరిస్థితులపై ఆరా తీసిన రేవంత్ రెడ్డి
- 400 ఎకరాలు ప్రభుత్వానికి చెందినదని మంత్రి పొంగులేటి స్పష్టం
- పెద్దఎత్తున కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళనలు



2

# ఆందోళనలు.. అరెస్టులు..

- హెచ్సీయూలో కొనసాగుతున్న విద్యార్థులు నిరసన
- యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు ప్రతిపక్షాల యత్నం
- అరెస్టు చేసిన పీఎస్ లకు తరలించిన పోలీసులు

**హైదరాబాద్ ఏప్రిల్ 01(ప్రజాస్వరం):** హెచ్సీయూ యూనివర్సిటీలో భూములను చదును చేయడంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. వారికి తోడు ప్రతిపక్ష నాయకులు చేతుల కలపడంతో విశ్వవిద్యాలయంలో ఉద్రిక్త పరిస్థితులు కనిపిస్తున్నాయి. కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆ భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. మరోవైపు యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు బీజేవైఎం, ఏబీవీపీ, వామపక్షాల నేతలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్లకు తరలించారు.




# తాగు, సాగునీటికి డోకా లేదు.. క్లారిటీ ఇచ్చిన మంత్రి పొన్నం

**మొదటిపేజి తరువాయి**

ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. "కొంతమంది నాయకులు కావాలని అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. వారి మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు," అని ఆయన వ్యాఖ్యానించారు.

ఎల్ఎండి, మిడ్ మానేరు ప్రాజెక్టులలో తాగునీటి అవసరాలకు తగినన్ని నీటి నిల్వలు ఉన్నాయని మంత్రి తెలిపారు. గత ఏడాదితో పోల్చితే ఈసారి నీటి నిల్వలు మెరుగ్గానే ఉన్నట్లు ఆయన వివరించారు. కరీంనగర్ మున్సిపాలిటీ, మిషన్ భగీరథ ప్రాజెక్టు తాగునీటి అవసరాల కోసం తగినన్ని నీటి నిల్వలు ఉంచామని, మిగిలిన నీటిని సాగునీటి అవసరాల కోసం వదులుతున్నట్లు వెల్లడించారు.

నీటి నిల్వలు - గణాంకాలతో స్పష్టత గత ఏడాది ఇదే రోజున లోయర్ మానేరు డ్యామ్ లో 5.00 టీఎంసీలు ఉండగా, ఈ ఏడాది 5.700 టీఎంసీలు ఉన్నాయి. మిడ్ మానేరు డ్యామ్ లో గత ఏడాది 8.00 టీఎంసీలు ఉండగా, ఈ ఏడాది 9.480 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. జూలై 31 వరకు లోయర్ మానేరు డ్యాంలో తాగునీటి అవసరాల కోసం 6.90 టీఎంసీలు అవసరం అని ఆయన తెలిపారు.

మిడ్ మానేరు డ్యామ్ నుంచి 3.00 టీఎంసీల నీటిని లోయర్ మానేరు డ్యాంకు విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు. సాగునీటి అవసరాల కోసం జోన్2 ఆయకట్టుకు ఈ నెల 6 వరకు 2500 క్యూసెక్కుల నీటిని అందించనున్నట్లు మంత్రి వివరించారు.

"కరీంనగర్ మున్సిపాలిటీ, మిషన్ భగీరథ ప్రాజెక్టులకు తాగునీటి కొరత లేదని" మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొన్ని వర్గాలు కావాలని తాగునీటి సరఫరాపై అనవసరమైన అపోహలు కలిగించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి అని ఆరోపించారు. "ప్రజలు నిజాన్ని అర్థం చేసుకుంటారు, అసత్య ప్రచారాలు చేసే వారికి తగిన బుద్ధి చెబుతారు" అని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం తాగునీటి సమస్యలను ముందస్తుగా అంచనా వేసి తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని, నిరాధార ఆరోపణలను విశ్వసించవద్దని మంత్రి కోరారు.

# విద్యార్థుల ఆందోళన.. హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

- ప్రియాంక గాంధీ భర్త కోసమే భూముల అమ్మకం?
- కోదండ రామ్ రెడ్డికి కళ్లు కనిపించడం లేదా? ఈ భూములను రాబర్ట్ వాద్రా కోసమే అమ్ముతున్నావా?
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ప్రశ్నలు

**హైదరాబాద్ ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**

జన సమితి కోదండ రామ్ రెడ్డికి కళ్లు కనిపించడం లేదా? అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమి వేలంపై ఆయన మాట్లాడారు. వచ్చేది తమ ప్రభుత్వమేనని... ఈ భూములను కాపాడుతామన్నారు. భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులని గుర్తు చేశారు. ఈ భూములను రాబర్ట్ వాద్రా కోసమే అమ్ముతున్నావా? అని ప్రశ్నించారు. ప్రియాంక గాంధీ భర్త కోసమే భూముల అమ్ముతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. కేటీఆర్ దొంగ ఏడ్పులు ఏడుస్తున్నారని విమర్శించారు. అవి సెంట్రల్ యూనివర్సిటీ భూములు కాదని కోర్టుకు మీరు అఫిడవిట్ ఇచ్చింది వాస్తవం కాదా? అని అడిగారు. ఇద్దరు కలసి నాటకం ఆడుతున్నారని.. ఒకరికి ఒకరు సహకరించుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రం లో అరాచక పాలన నడుస్తుందని మండిపడ్డారు.

"భూములను తెగ నమ్ముకుంటామని, రియల్ ఎస్టేట్ దందా చేస్తామని అంటున్నారు. ప్రజా పాలనను గాలికి వదిలేసిశారు. పోలీసుల నిర్బంధం కొనసాగుతుంది. ఎన్ని రోజులు అడ్డుకుంటారు. మేము హెచ్‌సీయూకి వెళ్తాం... విద్యార్థులకు అండగా ఉంటాం. భూములను అమ్ముతమనుకుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదు. మేము అన్ని యూనివర్సిటీ లని సందర్శిస్తాం. భూములను కొనేందుకు యే వ్యాపార వేత్త ముందుకు రావొద్దు. తెలంగాణ ఉద్యమం లో 369 మంది ప్రాణాలు కోల్పోయారు. కాంగ్రెస్ తమ పాపాలను కడుక్కోవడానికి సెంట్రల్ యూనివర్శిటీ ఇచ్చారు. కాంగ్రెస్ అంటేనే మాట తప్పడం. ఉగాది రోజు న ప్రజా స్వామ్య పద్ధతిలో ఉద్యమం చేసిన విద్యార్థుల పై లాఠీ ఛార్జ్ చేశారు. టీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం భూములను అమ్మింది....ఇప్పుడు మేము ఎందుకు అమ్మొదని కాంగ్రెస్ అనుకుంటుంది. రేవంత్ రెడ్డి కొకపేట భూములను అమ్మొద్దని అప్పట్లో ఉద్యమం చేశారు... సీబీఐకి ఫిర్యాదు చేశారు. విద్యార్థుల మీద లాఠీ ఛార్జ్ చేసినందుకు రేవంత్ రెడ్డి మీద కేసు పెట్టాలి. ఈ భూమి యే గుంట నక్క కోసం ఇవ్వాలని అనుకుంటున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలి." అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# విధ్వంసమే మీ ఏకైక నినాదం..

**మొదటిపేజి తరువాయి**

బుల్డోజర్లతో నెమళ్లు అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.



# పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

- భూములను అమ్ముకొని వేల కోట్లు దండుకోవాలని చూస్తున్నారు
- 400 ఎకరాలు అటవీ పరిధోలోకి వస్తుంది
- కాంగ్రెస్ ప్రభుత్వం కోర్ట్ ధిక్కారణకు పాల్పడుతుంది
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్ ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలని యత్నిస్తున్న 400 ఎకరాల భూమి అటవీ శాఖ పరిధిలో ఉందని, అటువంటి భూమిని కేంద్ర అనుమతి లేకుండా నరికివేయలేమని సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని అన్నారు. గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూవివాదంపై హైకోర్టులో కేసు నడుస్తోందని బండి సంజయ్ గుర్తు చేశారు. వట ఫౌండేషన్ అనే ఎన్జీవో దాఖలు చేసిన కేసులో హైకోర్టు ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందని తెలిపారు. కోర్టు కేసు నడుస్తున్నా, ప్రభుత్వం భూముల చదునుకు పాల్పడడం కోర్టు ధిక్కరణకే సంబంధించిన విషయమని ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వం చెట్లను తొలగించి, పర్యావరణ విధ్వంసం చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. భూములను డీఫారెస్టేషన్ చేసి వేలం వేసి కోట్లు దండుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం మరింత దుర్మార్గంగా వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు. గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ పార్టీ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్టగా నిలుస్తుందని బండి సంజయ్ విమర్శించారు. గతంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూముల అమ్మకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేస్తూ, ఇప్పుడు తన వైఖరి మారడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే భూముల విక్రయం పై ప్రభుత్వం వెనుకడగు వేయాలని, లేదంటే ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.



# రైల్ రోకో ఘటనపై కేసీఆర్ పిటిషన్

## తెలంగాణ హై కోర్టులో విచారణ

**హైదరాబాద్ ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**

తెలంగాణ ఉద్యమ సమయంలో రైల్‌రోకో ఘటనలో నమోదైన కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటీషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. 2011 అక్టోబర్ 15న ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగంగా సికింద్రాబాద్‌లో రైల్‌రోకో చేపట్టారు. ఆ సమయంలో కేసు నమోదు చేసి పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు ప్రస్తుతం ప్రజాప్రతినిధుల కోర్టులో పెండింగ్‌లో ఉంది. కేసీఆర్ పిలుపు మేరకే రైల్‌రోకో చేపట్టారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. అయితే, రైల్‌రోకో జరిగిన సమయంలో అక్కడ కేసీఆర్ లేరని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న న్యాయస్థానం.. రైల్‌రోకో ఘటన గురించి పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యక్తికి నోటీసులివ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణ వాయిదా వేసింది.

# హెచ్‌సీయూ పరిణామాలపై మంత్రులతో సమీక్షించిన సీఎం

- తాజా పరిస్థితులపై ఆరా తీసిన రేవంత్ రెడ్డి
- 400 ఎకరాలు ప్రభుత్వానికి చెందినదని మంత్రి పొంగులేటి స్పష్టం
- పెద్దఎత్తున కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళనలు

**హైదరాబాద్ ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**

కంచ గచ్చిబౌలి పరిధిలోని భూములపై విద్యార్థుల ఆందోళనలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఈ ఆ భూముల వ్యవహారం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లో ఆందోళనలు, తాజా పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ప్రస్తుత పరిస్థితులపై అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం చర్చించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కతో సీఎం సమీక్షించారు. ఈ అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, పొంగులేటి సాయంత్రం మీడియాతో మాట్లాడే అవకాశం ఉంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబరు 25లో 400 ఎకరాలపై యాజమాన్య హక్కులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానివేనని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. దీనిపై హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో వేసిన వ్యాజ్యాలపై పోరాడి కాంగ్రెస్ ప్రభుత్వం హక్కులు దక్కించుకుందని పేర్కొన్నారు. ఈ భూమిలో ఒక్క అంగుళం కూడా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందినది లేదని పేర్కొన్నారు. ఈ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హెచ్‌సీయూ వద్ద మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. ఆ భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. హెచ్‌సీయూని సందర్శించేందుకు బయల్దేరిన భాజపా నేతలను సైతం పోలీసులు అడ్డుకున్నారు. హెచ్‌సీయూ సందర్శనకు అనుమతి లేదంటూ పోలీసులు వారిని అరెస్టు చేశారు.

# హైదరాబాద్‌లో విదేశీ యువతిపై అత్యాచారం..

- సెలవుల కోసం ఇండియాకు వచ్చిన విదేశీ యువతి
- షాపింగ్ కోసం క్యాబ్ ని బుక్ చేసుకున్న విదేశీ యువతి, యువకుడు
- మీర్ పెట్ పరిధిలో ఫ్రెండ్స్ ఇంట్లో స్టే చేస్తున్న విదేశీ యువతి, యువకుడు
- ఈ నేపథ్యంలో యువతిపై అత్యాచారం చేసిన క్యాబ్ డ్రైవర్

**హైదరాబాద్ ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**

హైదరాబాద్‌లో మరో దారుణ సంఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. పహాడీ షరీఫ్ ప్రాంతంలో ఓ విదేశీ యువతిపై క్యాబ్ డ్రైవర్ అత్యాచారం చేసిన ఘటన కలకలం రేపుతోంది. ఈ ఘటనలో నిందితుడు క్యాబ్ డ్రైవర్‌గా పోలీసులు గుర్తించారు. సెలవుల కోసం ఇండియాకు వచ్చిన ఈ విదేశీ యువతి షాపింగ్ చేసేందుకు క్యాబ్ బుక్ చేసుకుంది. మీర్‌పేట్ పరిధిలోని ఫ్రెండ్ ఇంట్లో తాత్కాలికంగా ఉంటున్న ఆమె, తన ఫ్రెండ్ అయిన మరో విదేశీ యువకుడు, పిల్లలతో కలిసి షాపింగ్ కోసం బయలుదేరింది. క్యాబ్‌లో గంటన్నర పాటు తిరిగిన తర్వాత, పహాడీ షరీఫ్ ప్రాంతానికి చేరుకోగానే క్యాబ్ డ్రైవర్ ఆ యువకుడిని, పిల్లలను కిందికి దించేశాడు. అయితే, యువతిని మాత్రం కారులో ముందుకు తీసుకెళ్లాడు.



కొంతదూరం తీసుకెళ్లిన తర్వాత, నిర్మానుష్య ప్రదేశంలో ఆ యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం తిరిగి ఆమెను తీసుకువచ్చి, ఆమె స్నేహితుడి వద్ద వదిలేసి పరారయ్యాడు. బాధిత యువతి పోలీసులకు ఫిర్యాదు చేయగా, అధికారులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఘటనా స్థలానికి సమీపంలోని సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తూ, డ్రైవర్‌ను గుర్తించే పనిలో ఉన్నారు. ఈ ఘటన నగరంలో మహిళా భద్రతపై మరోసారి ఆందోళనలు రేకెత్తిస్తోంది.

## పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకే

# సన్న బియ్యం పంపిణీ

- పేదలకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేతమైన నిర్ణయం
- సన్న బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించింది : కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**

పేద ప్రజల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేత నిర్ణయమని తెలంగాణ మునిసిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పథకం వల్ల పేదల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని ఆయన వివరించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "గత ప్రభుత్వాలు రేషన్ కార్డుల పంపిణీ విషయంలో పూర్తిగా విఫలమయ్యాయి. రేషన్ షాపులను నిర్వీర్యం చేయడంతోపాటు, పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంలో విఫలమయ్యాయి" అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు లబ్ధి చేకూర్చే గొప్ప అడుగు అని తెలిపారు.

ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేత బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో రేషన్ బస్తాలపై ఉండాలన్న బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన ఆయన, "ఈ దేశానికి ఆదాయ వనరు రాష్ట్రాలే. రాష్ట్రాల ఆదాయమే కేంద్రానికి ఆదాయం. ఆర్థిక వ్యవస్థ రాష్ట్రాల పన్నుల మీద ఆధారపడి ఉంది" అని స్పష్టం చేశారు. "ఫోటోలు పెట్టాల్సి వస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రుల ఫోటోలు చాలా చోట్ల పెట్టాల్సి ఉంటుంది" అంటూ కేంద్ర ప్రభుత్వం వైఖరిపై విమర్శలు గుప్పించారు.

తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు.

"సామాన్య ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి విషయంలో అంకితభావంతో పనిచేస్తోంది. పేదల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వ చర్యలు కొనసాగుతాయి" అని మంత్రి హామీ ఇచ్చారు.

# వదిలిపెట్టే సమస్యే లేదు..

**సీఎం రేవంత్‌పై రెచ్చిపోయిన హరీష్ రావు**

**హైదరాబాద్ ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**

రైతు భరోసా అమలుపై మరోసారి మాట తప్పిన రేవంత్ వైఖరి పట్ల బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం, మాటిచ్చి మోసం చేయడం, నాలుక మడతేయడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని విమర్శించారు. మార్చి 31 కల్లా రైతు భరోసా డబ్బులు రైతులందరి ఖాతాల్లో వేస్తామని జనవరి 26న గొప్పగా ప్రకటించారు. మొన్నటి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి31 నాటికి రైతులందరికీ భరోసా డబ్బులు ఇస్తామని చెప్పారు. ఇవాళ ఏప్రిల్ 1వ తేదీ రానే వచ్చింది. ఇంతవరకూ రైతుభరోసా ఊసేలేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయని మండిపడ్డారు. మాటలు కోటలు దాటితే అడుగు గడప దాటడం లేదని సీరియస్ అయ్యారు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఉగాది వేళ ఆశగా ఎదురుచూసిన రైతులకు చేదు అనుభవమే ఎదురైందని అన్నారు. రైతులను ఇంకెన్ని సార్లు మోసం చేస్తావు రేవంత్ రెడ్డి అని హరీష్ రావు ప్రశ్నించారు. దసరాకు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు.. సంక్రాంతికి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు.. ఉగాదికి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు.. క్యాలెంటర్లు మారుతున్నాయి కానీ.. రేవంత్ నోట మాట మాత్రం మారడం లేదని



అన్నారు. కొత్త సంవత్సరం రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేదు అనుభవాన్ని మిగిల్చిందని తెలిపారు. నాట్ల సమయంలో కేసీఆర్ రైతు బంధు ఇస్తే, రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా ఇవ్వడం లేదని అన్నారు. మోసమే తన విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతుల్ని అన్ని కోణాల్లో దగా చేస్తున్నాడని మండిపడ్డారు. 'రుణమాఫీని దారుణ వంచనగా మార్చిండు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అడుగు ముందుకు పడటం లేదు. డేట్లు మారుతున్నాయి, డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప, రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు, అసెంబ్లీలో ప్రకటించినట్లు రైతులందరికీ రుణమాఫీ చేసేదాకా, రైతు భరోసా ఇచ్చే దాకా నిన్ను బీఆర్ఎస్ పార్టీ వెంటాడుతూనే ఉంటుంది. ఎక్కడికక్కడ నిలదీస్తూ, మీ వైఫల్యాలను ప్రజాస్వరంలో ఎండగడుతూనే ఉంటుంది' అని అన్నారు.

# "వక్ఫ్ బిల్లు" పాస్ అవుతుందా.. బీజేపీ, ఇండీ కూటమి బలాబలాలు ఎంత..?

- పార్లమెంట్ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లు..
- అడ్డుకునేందుకు ప్రతిపక్షాల వ్యూహాలు..
- ఎన్డీయే, ఇండియా కూటమి బలాబలాలు ఇవే..

**నేషనల్‌బ్యూరో ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**

వక్ఫ్ బిల్లు బుధవారం లోక్‌సభ ముందుకు రాబోతోంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ బిల్లును ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. మరోవైపు, కాంగ్రెస్ సహా ఇతర ఇండియా కూటమి పార్టీలు ఈ బిల్లును విమర్శిస్తున్నాయి. ముస్లింల హక్కుల్ని కాలరాసే బిల్లుగా అభివర్ణిస్తున్నాయి. ఈ బిల్లు ద్వారా వక్ఫ్ అపరిమిత అధికారాలను కట్టడి చేస్తామని బీజేపీ చెబుతోంది. ఇదిలా ఉంటే, వక్ఫ్ బిల్లు పార్లమెంట్ ముందుకు వస్తున్న తరుణంలో, బుధవారం ఉదయం రాహుల్ గాంధీ ఇండియా కూటమి నేతలతో సమావేశం అవుతున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన




ఎంపీలంతా రేపు సభకు హాజరు కావాలని ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. వక్ఫ్ బిల్లును అడ్డుకోవడానికి విపక్షాలు వ్యూహాలను రూపొందిస్తున్నాయి. ఇప్పటికే ఎస్పీ, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్, ఎంఐఎం వంటి పార్టీలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. గతేడాది పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో, జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు వక్ఫ్ బిల్లుపై చర్చించారు. దీంట్లో 14 సవరణల్ని ప్రవేశపెట్టారు. రేపు మధ్యాహ్నం లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తుంది. లోక్‌సభలో 8 గంటల పాటు చర్చించనున్నారు. ఆ తర్వాత రాజ్యసభకు పంపనున్నారు.

**పార్లమెంట్‌లో బలాబలాలు..**

పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లు పాస్ అవుతుందా..? అనే చర్చ ఇప్పుడు నడుస్తోంది. అయితే, పార్లమెంట్‌లోని రెండు సభల్లో అధికార ఎన్డీయేకే బలం ఉంది. బిల్లు సులువుగా పాస్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. లోక్‌సభలో వక్ఫ్ బిల్లుకు 298 మంది ఎంపీల మద్దతు ఉంది, వ్యతిరేకంగా 233 మంది ఉన్నారు. తటస్థంగా 11 మంది ఎంపీలు ఉన్నారు. ఇక రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా 122 మంది ఎన్డీయే సభ్యుల మద్దతు ఉండగా, వ్యతిరేకంగా ఇండీ కూటమికి చెందిన 116 మంది ఎంపీలు ఉన్నారు. ఎలా చూసినా, కూడా ప్రతిపక్షాలు వాకౌట్ చేయడం తప్పితే, బిల్లును అడ్డుకునే అవకాశమే కనిపించడం లేదు.

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను దిగ్విజయం చేస్తాం..

**ములుగు ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 వసంతాల సందర్భంలో జరుపు కుంటున్న రజతోత్సవ మహా సభ నిర్వహణ బాధ్యతలను తమ జిల్లాకు అప్పగించినందుకు వరంగల్ జిల్లా పార్టీ.. అధినేత కేసీఆర్ కి ధన్యవాదా లు తెలిపారు . ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు సంబంధించి, వరంగల్ జిల్లా ముఖ్య నాయకులంతా కలిసివచ్చి మంగళవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని ఎర్రవెల్లి నివాసంలో పార్టీ అధినేత కేసీఆర్ తో సమావేశమయ్యారు. సభా నిర్వహణకు సంబంధించి అధినేత నుంచి పలు సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మండలి ఎల్వోపి ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, తాటికొండ రాజయ్య, సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, దాస్యం వినయ భాస్కర్, చల్లా ధర్మా రెడ్డి, రెడ్య నాయక్, శంకర్ నాయక్, గండ్ర వెంకట రమణారెడ్డి, నన్నపునేని నరేందర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ రావు, గండ్ర జ్యోతి, నాగ జ్యోతి ఇతర వరంగల్ ముఖ్యనేతలతో పాటు మాజీ ఎంపీ సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఎ. జీవన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా వరంగల్ నేతలు మాట్లాడుతూ..**

అధినేత ఆదేశాలతో ఉద్యమ సమయంలో కూడా అనేక భారీ సభలను సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేసినామని అన్నారు. వరంగల్ లో సభా నిర్వహణ పార్టీకి కలిసొచ్చే అంశమని తమ ఆనందం వ్యక్తం చేశారు. రజతోత్సవ మహా సభ నిర్వహణ కోసం ఇప్పటికే వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తి వద్ద 1,213 ఎకరాల స్థలాన్ని మహా సభకు అనువుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇందులో 154 ఎకరాలు మహా సభ ప్రాంగణం ఉంటుందన్నారు. పార్కింగ్ కోసం 1,059 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు ఇందులో దాదాపు 50,000 ఎకరా వాహనాలు పార్కింగ్ చేసుకునే వీలుంటుంది అన్నారు. పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్ల రజతోత్సవ సందర్భం కావడంతో కనీవినీ ఎరుగని రీతిలో మహసభను నిర్వహించనున్నట్టు వరంగల్ జిల్లా నేతలు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుండి పార్టీ కార్యకర్తలు కేసీఆర్ అభిమానులు తెలంగాణ వాదులు, ప్రజలు భారీ ఎత్తున తరలివస్తారని తెలిపారు. సభకు తరలివచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రజతోత్సవ మహాసభకు తరలివచ్చే ప్రజల కోసం 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లను, 10 లక్షల నీళ్ల బాటిళ్లను సిద్ధంగా వుంచనున్నట్టు తెలిపారు. ట్రాఫిక్ తదితర ఏర్పాట్లకు ఎటువంటి ఆటంకం కలగకుండా 1,500 మంది వాలంటీర్లను నియమించనున్నారు.



అత్యవసర వైద్య సేవలను, అంబులెన్సు అందుబాటులో ఉంచనున్నారు.

**నాటి ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తాం.. వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ..**

నాటి ఉద్యమ రథసారథి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం సాగిన శాంతియుత పోరాటంలో అనేక సభలను నిర్వహించుకున్న ఘనత వరంగల్ గడ్డకు ఉన్నదని జిల్లా నేతలు తెలిపారు. ఆనాటి ఉద్యమ సమయంలో నిర్వహించిన విశ్వరూప మహాసభ విజయవంతమైన స్ఫూర్తితో రజతోత్సవ మహాసభను విజయవంతం చేసుకుంటామని వరంగల్ జిల్లా నేతలు ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ గడ్డ ముద్దుబిడ్డలు మహాకవి కాళోజీ నారాయణరావు, తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్లు అందించిన ఉద్యమ స్ఫూర్తితో తిరిగి పార్టీ కోసం ప్రజల కోసం తమ కార్యాచరణను అమలు చేస్తామన్నారు. తెలంగాణ సాధన అనంతర కాలంలో కేసీఆర్ ఆధ్వర్యంలో సాగిన తొలి తెలంగాణ ప్రభుత్వ పదేళ్ల ప్రగతి ప్రస్థానంలో దేశంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధిని సంక్షేమాన్ని తెలంగాణ ప్రజలకు అందించిన ఘనత నాటి కేసీఆర్ ప్రభుత్వానిదేనని వరంగల్ జిల్లా నాయకులు తెలిపారు. తెలంగాణ కైనా వరంగల్ కైనా కేసీఆరే శ్రీరామ రక్ష అనే విషయం మరోసారి నిరూపిత మై పోయిందన్నారు. నాడు పదేళ్ల పాలనలో వరంగల్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని వారు గుర్తు చేశారు. రెండు వేల ఎకరాల్లో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి, తెలంగాణ నేతన్నలకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ వస్త్ర పరిశ్రమకు ఊతమిచ్చే దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. హైదరాబాదులో ఉన్న సూపర్ స్పెషాలిటీ దవాఖానాలకు పోటీనిచ్చే రీతిలో 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం తమ పార్టీ ప్రభుత్వం హయాంలో వరంగల్లో ప్రారంభం కావడం గొప్ప విషయం అని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప ఆలయానికి యునెస్కో గుర్తింపును తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. వరంగల్ ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడం దగ్గర నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు. వరంగల్ హనుమకొండ జంట నగరాలను అభివృద్ధి పరుస్తూనే జిల్లాలోని మారుమూల ప్రాంతానికి అభివృద్ధిని విస్తరించిన అంశాలను వారు గుర్తు చేశారు. అభివృద్ధిలో హైదరాబాద్ తో పోటీపడి విధంగా వరంగల్లును తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. అంతే కాకుండా.. సాగునీటి ప్రాజెక్టుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు, దేవాదుల పూర్తి, సమ్మక్క బరాజ్.. నిర్మాణం, హైదరాబాద్ తర్వాత తొలి ద్వితీయ శ్రేణి ఐటీ నగరంగా తీర్చిదిద్దటం, కాళోజీ కళా కేంద్ర నిర్మాణం, వరంగల్ కు పోలీస్ కమిషనరేట్ హోదా, ఉమ్మడి జిల్లాను పాలనా సౌలభ్యం కోసం ఆరు జిల్లాలుగా ఏర్పాటు, చెరువుల పునరుద్ధరణ కోసం చేపట్టిన బృహత్తర పథకానికి మిషన్ కాకతీయ గా పేరు, రాజముద్రలో కాకతీయ కళా తోరణం మొదలైనవి ఉన్నాయన్నారు. ఇట్లా చెప్పుకుంటూ పోతే ఎన్నో రకాలుగా వరంగల్ గడ్డకు కేసీఆర్ ప్రభుత్వం చేసిన కృషి మరువలేమన్నారు. తిరిగి కేసీఆర్ పాలనను తెలంగాణ ప్రజలకు అందించడం ద్వారా వరంగల్ జిల్లా కేసీఆర్ రుణం తీసుకోబోతుందని స్పష్టం చేశారు కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకొని గాడిదప్పిన తెలంగాణ రైతన్నల సంక్షేమాన్ని అభివృద్ధిని తిరిగి గాడిలో పెట్టడానికి వరంగల్ జిల్లా బిడ్డలంగా ముందు వరసలో ఉంటామని ప్రతినబూనారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి అధినేతకు బహుమతిగా అందజేస్తామని వరంగల్ జిల్లా పార్టీ ముక్త కంఠంతో ప్రకటించింది.



## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి...

- మనోహరబాద్ పీహెచ్ సి లో ఆకస్మిక పర్యటన..
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...

**మనోహరబాద్, ఏప్రిల్ 1 (ప్రజా స్వరం)** ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.మంగళవారం ఆయన మనోహరబాద్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక పర్యటన చేశారు. ఓపీ, ల్యాబ్ డెలివరీ రూమ్ పలను పరిశీలించారు.వార్డులో తిరిగి ప్రత్యక్షంగా రోగులతో మాట్లాడారు.క్షయ రోగస్థులకు పోషణ కిట్ ఇస్తున్నారా లేదా తెలుసుకున్నారు.అనంతరం హాజరు పట్టికను పరిశీలించి మెరుగైన సేవలను కల్పించాలని ఆదేశించారు.వేసవిలో వృద్ధులకు గర్భిణులకు పాటించవలసిన జాగ్రత్తలు సూచనలని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.




## బెట్టింగ్, ఆన్లైన్ గేమింగ్ జోలికి వెళ్లొద్దు...

- ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు. ఇన్ఫర్మేషన్ ఇవ్వండి వివరాలు
- గోప్యంగా ఉంచుతాం...
- ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.



**మెదక్ ఏప్రిల్ 01 (ప్రజా స్వరం)**యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, ఐపీఎల్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, ప్రజలు విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండాలని తెలిపారు. ఐపీఎల్ బెట్టింగ్ నిర్వహించే వారిపై పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ గారు పేర్కొన్నారు. అలాగే ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన పై నిఘా పెట్టాలని, ప్రతి రోజూ పిల్లలు వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వహకుల మార్గదర్శకంలోనే బెట్టింగ్ లు ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దనీ సూచించారు. బెట్టింగ్ యాప్ ల డౌన్ లోడ్ ద్వారా ప్రజల వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, ఇన్ఫర్మేషన్ అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్

**మెదక్ ఏప్రిల్ 01 (ప్రజా స్వరం)**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం గౌడ్ అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రం బిజెపి జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల మూడో తేదీ నుండి 27 వ తేదీ వరకు బిజెపి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల మూడో తేదీన అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 13, 14 తేదీల్లో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాలను శుభ్రం చేసి ఘన నివాళి అర్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని తెరపైకి తీసుకు వచ్చారని, కానీ అందులో కేంద్రం 40 రూపాయలు ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం 10 రూపాయలు ఇస్తుందని అన్నారు. కానీ రేషన్ దుకాణాల్లో నరేంద్ర మోడీ చిత్రాన్ని కనిపించకుండా చేస్తున్నారన్నారు. కంచ గచ్చిబౌలి 400 ఎకరాల భూమిని విక్రయించాలని నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా కన్వీనర్ సంతోష్ రెడ్డి, వాజ్పేయి శత జయంతి ఉత్సవాల జిల్లా కన్వీనర్ సుభాష్ చంద్రబోస్ గౌడ్, బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి లు ఎమ్ ఎల్ ఎన్ రెడ్డి, శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ మధు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్, నాయకులు కాశీనాథ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




## ఉమర్ ఫారూఖ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

- పిల్లలను మొబైల్ ఫోన్ లకు దూరం ఉంచి ఆటలు ఆడించాలి.
- మిమ్మల్ని ఎంతో కష్టపడి చదివించిన తల్లిదండ్రులకు రుణపడి ఉండాలి.
- చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్.

**చేవెళ్ల ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఇబ్రహీం పల్లి జాజుగుట్ట కాలనీ కి చెందిన ఉమర్ ఫరూక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం క్రికెట్ టోర్నమెంట్ మోడల్ కాలనీలో జరిగింది. ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నపిల్లల నుంచి యూత్ అందరూ కలిసిమెలిసి ఆడుకోవడం ఎంతో బాగుందని, చదువులతో పాటు ఆటలపై కూడా శ్రద్ధ చూపించాలని, పిల్లలు ఎక్కువగా మొబైల్ ఫోన్ల పై శ్రద్ధ చూపుతున్నారని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలంటే ఆటలు ఆడించాలని, మిమ్మల్ని ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. అనంతరం మొదటి విజేత సమీర్, రెండవ విజేత అదిల్, బెస్ట్ బ్యాట్మెన్ అర్షత్ లకు బహుమతులు అందజేశారు. ఈ ఆటలో..అహ్మద్, మహమూద్, యునుస్, ఖాలేద్, అజీమ్, చాన్ పాషా, షాహెద్, బషీర్, ఖదీర్, నాహెద్, రఫీక్, గౌస్, సలీమ్, రషీద్, కలిం, రయాజ్, ఆనంద్, హమీద్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు




**భీంగల్,ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**భీంగల్ మండలంలోని ముచ్కూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు,మాజీ సొసైటి డైరెక్టర్ శ్రీధర్ గౌడ్,నాయకులు చిన్న కిష్టాగౌడ్,జనార్ధన్ గౌడ్, లింగాగౌడ్,నాగేష్ మంగళవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఎటువంటి అవినీతి లేకుండా ప్రజల కొరకు పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. వారందరికీముత్యాలసునీల్‌కుమార్‌కండువాకప్పిపార్టీలోకిఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోదిరె స్వామి,కోరాడి రాజు ,అనంతరావ్,గ్రామ శాఖ అధ్యక్షుడు బూరెడ్డి సంతోష్,కోరాడి లింబాద్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరక్షణ కొరకు ప్రతీ ఒక్కరూ హనుమంతుడై కదలాలి.

- సనాతన హిందూధర్మమే సర్వజగద్రక్ష.
- ధర్మద్రోహుల భరతం పట్టాలి-శ్రీశ్రీశ్రీ శాంతానందస్వామి
- వైభవంగా బజరంగదళ్ వీరహనుమాన్ విజయయాత్ర.





**పెద్దపల్లి,ఏప్రిల్01(ప్రజాస్వరం):** కౌరవులు వందమంది ఉన్నప్పటికీ వారి అహంకారం వల్ల కేవలం అయిదుగురు ఉన్న పాండవుల చేతిలో ఓడిపోయారని,హిందూధర్మ ద్రోహులకు సైతం అదే గతి పడుతుందని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శాంతానంద స్వామి అన్నారు.విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బజరంగదళ్ మంగళవారం చేపట్టిన వీరహనుమాన్ విజయయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ,ధర్మరక్షణ కొరకు ప్రతీ ఒక్కడు హనుమంతుడివలే కదలాలని పిలుపునిచ్చారు. సనాతన హిందూ ధర్మమే ప్రపంచానికి సర్వజగద్రక్షగా అభివర్ణించిన ఆయన,విశ్వవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మం వేగంగా విస్తరిస్తోందని,బలమైన ప్రాచీన మూలాలే ఇందుకు కారణమని పేర్కొన్నారు.అనేక యేళ్ళపాటు హిందూధర్మం పట్ల విషాన్ని చిమ్మిన పాలకుల అసలు నిజస్వరూపం బయటపడుతోందన్నారు.హిందూ ధర్మాన్ని మరిన్ని తరాలకు అందించేలా తమ కార్యచరణ ఉండబోతుందన్నారు.కాశాయమయమైన పట్టణం బజరంగదళ్ చేపట్టిన వీరహనుమాన్ విజయయాత్ర విజయవంతమైంది.జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన కాశాయ కార్యకర్తలతో పట్టణం కాశాయవర్ణంగా మారింది.శోభాయాత్ర సందర్భంగా హనుమంతుడి ఉత్సవమూర్తి ప్రత్యేకంగా నిలిచింది. కార్యకర్తలు భారీగా తరలిరావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ శోభాయాత్రలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి,జిల్లా అధ్యక్షుడు స్వరూప్ కిరణ్ గౌడ్,కార్యదర్శి నాగులమల్యాల సత్యం,రాష్ట్ర నాయకులు అయోధ్య రవి ,నగర కార్యదర్శి కొట్టె మహేందర్,బజరంగదళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్,బజరంగదళ్ పెద్దపల్లి నగర కన్వీనర్ బోలవేన మణిదీప్ యాదవ్,వేల్పుల రమేష్,సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవికుమార్, పెరిక శ్రీను,పొలం మహేష్,రైతు రాకేష్,గాండ్ల అభిరామ్,గుమ్మడి వంశీ,అఖిల్,గుమ్మడి సిద్దు, సాయి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కల సురేష్ రెడ్డి, నాయకులు పల్లె సదానందం,బెజ్జంకి దిలీప్ కుమార్,జంగా చక్రధర్ రెడ్డి,పెండ్యాల కరుణాకర్,వెళ్ళంపల్లి శ్రీనివాస రావు,పర్శ సమ్మయ్య,మౌటం నర్సింగ్,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సన్న బియ్యం ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

**మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సి హెచ్ యాదయ్య**

**మహేశ్వరం,ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఉచిత సన్న బియ్యం పథకం అమీర్‌పేట్,మాణిక్యమ్మ గూడ,చిన్నతుప్పర,పోరండ్ల,దుబ్బచెర్ల,పెండ్యాల గ్రామలలో మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచెన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఈరోజు ఉదయం కాంగ్రెస్ నాయకుల మధ్య సన్నబియ్యం పథకం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే పథకమని, రాష్ట్రంలో నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పేదలకు వరం లాంటిదని తెలిపారు.మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య,అమీర్‌పెట్ గ్రామ మాజీ సెక్రెటరీ గుండమోని అంజయ్య,అమీర్పేట్ గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి,అమీర్పేట్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్,అమీర్పేట గ్రామ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ చైర్మన్ గోల్కొండ శ్రీనివాస్,అమీర్పేట గ్రామ ఎస్సిసిఎల్ అధ్యక్షులు ఎన్,బాలరాజు,అమీర్పేట్ గ్రామ మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు కడల భాస్కర్, మరియు,మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్,గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు రేషన్ డీలర్లు, మరియు నాయకులు,అమీర్‌పెట్ గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ,అమీర్‌పేట్ సోషల్ మీడియా అధ్యాక్షులు ఎర్ర నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలోని పేద ప్రజల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట:రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్,ఏప్రిల్ 01 (ప్రజాస్వరం ):**శంషాబాద్ మున్సిపల్ పరిధిలో శ్రీశైలం కు చెందిన రేషన్ షాప్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పథకాన్ని ఆహార భద్రత కార్డు ఉన్న లబ్ధిదారులకు రాజేంద్రనగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో ఈ ఉగాది పండుగ చరిత్ర పుటలో నిలిచిపోతుందని అన్నారు. దారిద్రరేఖకు దిగువన ఉన్న పేదలకు ఆహార భద్రత కల్పించాలన్న సంకల్పంతో మన సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ అమల్లోకి తెచ్చారు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్ నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు గణేష్ గుప్తా,మాజీ కౌన్సిలర్లు మేకల వెంకటేష్ మురళి తాజ్ బాబా,కోఆప్షన్ సభ్యులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలూర్ మండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**నిజామాబాద్,ఏప్రిల్ 01(ప్రజాస్వరం ):**ఆలూర్ మండల కేంద్రంలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా రేషన్ షాప్ వద్ద సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు అందించారు.ఆలూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కెర విజయ మాట్లాడుతూ ఉగాది నుండి సన్నబియ్యం ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఇచ్చారని అన్న మాట నిలబెట్టుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందా లేదా పోలీసు పాలన కొనసాగుతుందా?

**బిజెపి మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్**



**వలిగొండ,ఏప్రిల్ 01(ప్రజాస్వరం ):**కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పేరుతో ఎన్నో గొప్పలు చెప్పుకుంటూ పాలన చేతగాక ప్రభుత్వ భూములు అమ్మకానికి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీ 400 ఎకరాలను అమ్మటానికి పెట్టడమే కాకుండా నిరసన చేస్తున్న విద్యార్థులు బిజెపి ఎమ్మెల్యేలు,బిజెవైఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం హేమమైన చర్య అని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ అన్నారు.ఢిల్లీలో ఒక మాట రాష్ట్రంలో మరో మాట మాట్లాడడం ఈ కాంగ్రెస్ ద్వంద విధానాలకు నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ ఈ నిరంకుశ కాంగ్రెస్ ప్రభుత్వం పై నా దాని విధానాల పైన గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యవంతులు చేయడం జరుగుతుందని వారి మంగళవారం పత్రిక పట్టణంలో పేర్కొన్నారు.

## నిజాంపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నిజామాబాద్,ఏప్రిల్ 01(ప్రజాస్వరం ):**నవిపేట్ మండలం బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని బినోల,నిజాంపూర్ గ్రామం లో మంగళవారం వరి కోనుగోలు కేంద్రాలను ఆద్యక్షులు మగ్గరి హన్మండ్లు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్బంగా చైర్మన్ మగ్గరి హన్మండ్లు మట్లాడుతు రైతులు తాము పండించిన వరి దాన్యాన్ని,తాలు తప్ప లేకుండా,కోనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ఎ గ్రేడ్ కు 2320,బి గ్రేడ్ కు 2300 రూపాయల మద్దతు ధరను పొందాలని ,దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్ని,ప్రభుత్వం సన్న వడ్లకు రూ.500 బోనస్ కుడా ఇస్తామని ప్రకటించడం జరిగిందనన్నారు.ఇవన్ని రైతులు గమానించగలరని,వడ్లు కోనుగోలు చేసేటప్పుడు కంటా విషయంలో జగ్రాత్తాలు పాటించి,దాన్యం సంచులు వేంట వేంటనే లేక్కచేసుకోని ఎటువంటి ఇబ్బందులు లేకుండ చుసుకోవాలన్నారు.ఈ సందర్బంగా పాలకవర్గనికి పదవి కాలన్ని ఆరు నేలలు కాలపరిమితి పోడగించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక దన్యావాదాలు తెలుపుతున్నాము అన్నారు.త్వరలోనే ఆన్ని గ్రామాల్లో కోనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు,ఉపాద్యక్షులు ఖాజా ఆశమెద్దిన్,విజయ్,ప్రదిప్ రావు,గంగాదర్,బాలు చందర్,రైతులు పోశేట్టి,మురళీ,రమేష్,పోతన్న,ముషిర్,దేవేందర్,మహేందర్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# డబ్బు ధనము ఎంత ఉన్నా కన్న తల్లిదండ్రుల ప్రేమ మీదికి ఏది రాదు

- **లక్ష్మీ నర్సమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,యానాల రాం రెడ్డి ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త**
- **వృద్యాపంలో ఉన్నవారికి చేయూతనిద్దాం**
- **మానవత విలువలను కాపాడుకుందాం**
- **సమాజానికి సేవలు అందిద్దాం**

**నారాయణపురం, ఏప్రిల్ 01 (ప్రజాస్వరం ):**తనకోసం తాను ఆలోచించే స్వార్థ బుద్ధితో మనిషి ఎదుగుదలను ఎప్పటికీ ఎదగలేడు కానీ నేటి సమాజానికి ఒక్కరికి ఒకరు సహకరిస్తూ సమయపాలన పాటిస్తూ అభాగ్యులను చేరదీస్తూ ఆదుకోవలసిన బాధ్యత భారతీయ పౌరునిగా మనందరిపై ఉందని యానాల రాం రెడ్డి అన్నారు. జూన్ మొదటి వారంలో అమ్మానాన్నల పేరు మీద వృద్ధుల ఆశయం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. రాజకీయ నాయకులు గ్రామ ప్రజలు యువజన నాయకులు గ్రామ మహిళలు సహకరించినట్లయితే మండల అభివృద్ధి కోసం తమ శక్తి కొలది అభివృద్ధికై పాటుపడతాను. నారాయణపురం మండలం రాష్ట్రంలోనే అభివృద్ధి పథంలో ఉంచేందుకు అన్ని రంగాలలో ఉన్నటువంటి మేధావులు విద్యావంతులను సలహాలు సూచనలు తీసుకుని అభివృద్ధి వైపు అడుగులు వేస్తానని తెలిపారు. నారాయణపురం మండలంలోని 31 గ్రామపంచాయతీ విద్యార్థులకు జూన్ మొదటి వారంలో వారికి కావలసిన డ్రెస్ పాఠశాల మెటీరియల్స్ తో పాటు ఫీజు లైబ్రరీ ప్రతి స్కూల్లో ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని తీసుకుంటాను అనాధ విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా వారికి కావలసినటువంటి సదుపాయాలన్నింటిని సమకూరుస్తూ వాళ్ల విద్యాభివృద్ధి కోసం అనునిత్యం పనిచేస్తాం ఎంతోమంది మేధావులు కవులు వారి సూచనల మేరకే నారాయణపూర్ మండలంలోని పు ర్లకుంట గ్రామ పరిధిలో తన వ్యవసాయ భూమిలో ఆశ్రమాలను నిర్మిస్తూ వారికి కావలసినటువంటి నిత్యవసర వస్తువులు కానీ బట్టలు కానీ అన్ని విధానాల్లో ఆదుకునే బాధ్యత తీసుకుంటాను.నేటి సమాజంలో తల్లిదండ్రులను వికలాంగులను వృద్ధులను అమ్మానాన్న లేని పిల్లలను ఒంటరిగా ఉన్న మహిళలను చేరదీయకపోవడం ద్వారానే మన రాష్ట్రంలో మరణాల సంఖ్య అత్యాచారాల సంఖ్య బాల కార్మికుల సంఖ్య ఎక్కువ అవుతున్నది కావున వీటిని అన్నిటిని పరిజ్ఞానంలో తీసుకొని ఈ కార్యక్రమానికి శ్రీకారం చేస్తున్నాం విలేకరుల మిత్రులు మీడియా మిత్రులు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతున్నాను. ప్రభుత్వాలే పనిచేయాలి మన సమస్యలు తీరాలే అనే ఆలోచనతో ఎంతోమంది ఇప్పటికి ఎదురుచూస్తున్నప్పటికీ తన కాళ్లపై తాను




నిలబడేటువంటి శక్తి సామర్థ్యాలు గల అవకాశాలు కల్పిస్తూ ముందుకు తీసుకెళ్తాం మునుగోడు నియోజకవర్గం లోని భవిష్యత్తు లో అన్ని గ్రామాల ప్రజలకు చేయూతనిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.

## ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.90.50లక్షలు

**మంత్రి పొంగులేటి చొరవతో సుడా నుంచి నిధులు మంజూరు**



**ఖమ్మం,ఏప్రిల్ 01(ప్రజాస్వరం ):** ఏదులాపురం మున్సిపాలిటీ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి సుడా నుంచి రూ.90.50లక్షల విడుదల అయ్యాయి.ఈ విషయాన్ని సంబంధిత మున్సిపల్ అధికారులు ధృవీకరించారు. ప్రధానంగా వేసవి అధికంగా ఉండటంతో దానిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు సమస్య తలెత్తకుండా వాటి పరిష్కారం కోసం రూ.50లక్షలు, మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పడిన డివిజన్ల సుందరీకరణలో భాగంగా డివైడర్ల మధ్య మొక్కల ఏర్పాటుకు రూ.15.50లక్షలు, అదేవిధంగా ప్రజల ఆరోగ్యాన్ని ,భద్రతను దృష్టిలో ఉంచుకుని శానిటేషన్, ఎల్ఈడీ వీధిలైట్ల ఏర్పాటుకు రూ. 25లక్షల కేటాయింపు జరిగింది.ఇతర మున్సిపాలిటీలకు ధీటూగా ఏదులాపురం మున్సిపాలిటీని తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి విశేష కృషి చేస్తున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నిధుల విడుదల పై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

## సీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సందు ప్రవీణ్ నియామకం

**వినియోగదారుల సమస్య పట్ల రాష్ట్ర కమిటీ ఏర్పాటు.**



నిజామాబాద్,ఏప్రిల్ 01(ప్రజాస్వరం):ఇందూరు జిల్లా నుండి సందు ప్రవీణ్ (సీసీఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ లో రాష్ట్ర కార్యదర్శిగా మంగళవారం నియామకమయ్యారు.ఢిల్లీ నుండి కన్స్యూమర్,కాన్ఫడేరషన్,ఇండియా (సీసీఐ) డాక్టర్ అనంత్ శర్మ 22 సభ్యులని మంగళవారం నియమించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పట్ల ఎల్లవేళలా పోరాడుతాను.అలాగే నా పైన నమ్మకంతో నాకు ఈ పదవిని అప్పగించిన డాక్టర్ అనంత్ శర్మ, నేషనల్ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్యా, కైలాష్,విఖ్యాత్ సేనాయి,సాంబరాజు చక్రపాణి, మొగిలిచర్ల సుదర్శన్, పెందుట అనిల్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీనియర్ జర్నలిస్ట్ డా.నేమాల హేమసుందర్ కు పద్మశాలి కుల సంఘీయుల అభినందన సత్కారం

**ఆరిలోవ,ఏప్రిల్ 01(ప్రజాస్వరం ):**జీవీఎంసీ 11వవార్డు పరిధిలోని ఆరిలోవ ఒకటో సెక్టార్ తోటగరువు గాంధీనగర్ లో శ్రీశ్రీశ్రీ భక్త మార్కేండేయ పద్మశాలి యువజన సేవా సంఘం ప్రతినిధి కాకి గంగరాజు,ఇతర సభ్యుల ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం భావనారుషి భద్రావతి పూజా మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆరిలోవ పరిసర ప్రాంతాల నుంచి సుమారు వెయ్యి మంది పద్మశాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ జర్నలిస్ట్,ఇటీవల ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ నుంచి పాండిచ్చేరిలో హానరరీ డాక్టరేట్ అందుకున్న డా. నేమాల హేమసుందరరావును స్థానిక శ్రీశ్రీశ్రీ భక్త మార్కేండేయ పద్మశాలి యువజన సేవా సంఘం ప్రతినిధులు సభ్యులతో పాటు కుల సంఘం పెద్దలు దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు.

భవిష్యత్ లో మరింత గుర్తింపు తెచ్చుకోవాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో కొప్పల రమేష్ రాష్ట్ర పద్మశాలి కో కన్వీనర్ వానపల్లి ఈశ్వరరావు,విశాఖ జిల్లా అధ్యక్షులు సూరిశెట్టి సూరిబాబు,సింహాచలం ట్రస్టు బోర్డు మాజీ సభ్యులు కాకి గంగరాజు తిప్పాన అప్పారావు,అనకాపల్లి పద్మశాలి ఉపాధ్యక్షుడు,సీరం రాము,కోడిదాసు ఆనంద్,ఎం. నాగేశ్వరావు,పప్పు అప్పలరాజు,శేశెట్టి వెంకట్, మాదాబత్తుల అప్పారావు, గొడగల సూర్య,గిడుతూరు నాగరాజు మామిడి మోహన్ తో పాటు శ్రీశ్రీశ్రీ భక్త మార్కేండేయ పద్మశాలి యువజన సేవా సంఘం ప్రతినిధులు సభ్యులు పప్పు పెంటయ్య, నేమాల నాగ సోమేశ్వరరావు,శేశెట్టి చందు,రమేష్,గెడ్డం వీరభద్ర రావు, చిన్న వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.



## ఆక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- **ప్రజాపాలనా ?పోలీసుల,బుల్డోజర్ల రాజ్యమా?**
- **ఎస్ ఎఫ్ ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రకాష్,తిగుళ్ల శ్రీనివాస్**

**చౌటుప్పల్,ఏప్రిల్ 01(ప్రజాస్వరం ):**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల వేలను ఆపాలని వందలాది మంది పోలీసులు,జేసీబీలు, బుల్డోజర్లతో వేలాది వృక్షాలను నెలకూర్చడంతోపాటు, నెమళ్ళు,దుప్పులు,జింకలు అరుదైన పక్షిజతులను అక్కడి నుంచి తరలించే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది మంది మేధావులను తయారు చేసే యూనివర్సిటీ భూములను వేలం వెయ్యడం సరైన నిర్ణయం కాదని వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలినీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించరు. అనంతరం అక్రమ అరెస్టులను ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఖండించడం జరిగింది. ఎస్ఎఫ్ఐ మాజీ మండల అధ్యక్షులు బర్రె రాజు ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు రుద్రగోని మధు బండారు విక్రమ్ నాయకులు మణికంఠ కార్తీక్ వరుణ్ తదితరులు అరెస్టు అయ్యారు.




## గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ

**పాల్గొన్న సురకంటీ చిన్నా రెడ్డి**

**ఆర్మూర్,ఏప్రిల్ 01(ప్రజాస్వరం ):**రాష్ట్రప్రజాపాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని మంగళవారం మండలంలోని చేపూర్,పల్లె రెండు గ్రామాలలో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు సురకంటి చిన్నా రెడ్డి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచెల చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వారు అన్నారు.ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉచితంగా పొందేల చర్యలు తీసుకుందని ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని అందరి సహకారంతో సజావుగా విజయవంతం చేస్తామని ఆయన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చేపూర్ పల్లె గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రామ్ సన్.మాజీ ఎంపీటీసీ జన్నేపల్లి గంగాధర్, ఉపాధ్యక్షులు ధర్మయ్య, చిట్యాల పోశెట్టి,విడిసి అధ్యక్షుడు ఎస్ రవి,ఆది సంతోష్,అరె రాజు,సాయ గౌడ్,దేవరాజ్,కొంపెల్లి సుధాకర్ లింబద్రిగౌడ్,కటికె లక్ష్మణ్ సోక్కం సంజీవ్,అజీమ్, మురళి తదితరులు పాల్గొన్నారు.



## మంథని ప్రభుత్వ ఆసుపత్రి లో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు.

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**
- **నూతనంగా స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ బి. సోని ని నియమించిన జిల్లా కలెక్టర్.**

**పెద్దపల్లి,ఏప్రిల్01(ప్రజాస్వరం):** మంథనిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మంథని లోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ బి.సోని,స్త్రీ వైద్య నిపుణురాలని కాంట్రాక్టు ప్రాతిపదికన రిక్రూట్ చేసుకున్నారు.ఆసుపత్రిలోని మహిళా రోగులకు ఇక నుంచి మరింత మెరుగ్గా వైద్య సేవలు అందించ బడుతాయని తెలిపారు.గర్భిణీ స్త్రీలకు అవసరమైన రోగులు ఈ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
02.04.2025
బుధవారం | హైదరాబాద్
www.prajaswaramdaily.com


# బాలాపూర్‌లో బెల్టు షాపులు మూసివేయాలని గ్రామస్థుల తీర్మానం..

**బడంగ్ పేట్ ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**

బాలాపూర్‌లో బెల్టు షాపులు మూసివేయాలని అఖిలపక్ష పార్టీల నేతలు, బస్తీ సంఘాల నేతలు ఏకగ్రీవంగా తీర్మానించారు. బాలాపూర్ గ్రామంలో సమావేశమైన అఖిలపక్ష పార్టీల నేతలు, బస్తీ సంఘాల పెద్దలు సమావేశమై అందరి సమక్షంలో తీర్మానం చేశారు. అనంతరం తీర్మానం ప్రతిని బాలాపూర్ పోలీసులకు అందజేశారు. ఇక నుంచి బాలాపూర్ గ్రామంలో బెల్టుషాపులు నడిపించే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రాహం శేఖర్ మాట్లాడుతూ బాలాపూర్‌లో బెల్టుషాపులు, గంజాయి వ్యాపారాన్ని నిషేధించినట్లే బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోను బెల్టు షాపులు, గంజాయి వ్యాపారం పై ఉక్కుపాదం మోపడానికి అఖిలపక్ష పార్టీల నేతలతో పాటు బస్తీ సంఘాల నాయకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ లోని ఉరుకొండ మండలంలో ఓ మహిళ పై గ్యాంగ్ రేప్ ఘటన బెల్టుషాపుల నుంచి తెచ్చుకున్న మద్యం సేవించాకే జరిగిందని, ఈ ఘటన సభ్యసమాజం తలదించుకునేలా చేసిందన్నారు. మద్యం విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో లభిస్తుండడంతో స్థానిక యువకులు మద్యానికి బానిస అవుతున్నారన్నారు. పలువురు రోగాలు, ప్రమాదాల భారిన పడుతున్నారని, మద్యం బెల్టు షాపులతో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందన్నారు. అర్ధరాత్రి వరకు బెల్టుషాపులు నిర్వహిస్తుండడంతో ఇంటికి వచ్చిన మహిళలను దుర్భాషలాడుతూ, వేధిస్తూ, కొడుతూ మానసిక ప్రశాంతత లేకుండా చిత్రహింసలు పెడుతున్నారని పేర్కొన్నారు.

**మీ ఒక్క కుటుంబం బాగుపడితే.. 100 కుటుంబాలు నాశనమవుతున్నాయ్..**

బెల్టుషాపుల కారణంగా మీ ఒక్క కుటుంబం బాగుపడితే, మిగతా 100 కుటుంబాలు నాశనమవుతున్నాయన్నారు. మీరు నడిపే బెల్టు షాపుల వలన భానిసగా మారుతున్న తాగుబోతులు మీ ఇంటి ఆడవాళ్లపైన కూడా దాడి జరిగే అవకాశం ఉందన్నారు. తాగు బోతుకు మీ.. మా కుటుంబం అంటూ తేడా ఉండదని మత్తులో ఆడ అని కనిపిస్తే చాలు వదలడం లేదన్నారు. సమాజంలో బతకడానికి ఎన్నో మార్గాలు ఉన్నా..


బెల్టుషాపునే ఎన్నుకోవడం సరైన పద్ధతి కాదని, మరొక్కసారి బెల్టు షాపు యజమానులు ఆలోచించి బెల్టుషాపుల మూసివేతకు బాలాపూర్ గ్రామస్థులకు సహకరించాలని ఇబ్రహం శేఖర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రేమకథలో అనూహ్య మలుపు కోడలిని మొదటి భర్త దగ్గరికి పంపిన కొత్త అత్తగారు!

**నేషనల్ బ్యూరో ఏప్రిల్ 01(ప్రజాస్వరం):** ఉత్తరప్రదేశ్‌లోని సంత్ కబీర్ నగర్ జిల్లా కటార్‌జాట్ గ్రామంలో వెలుగుచూసిన షాకింగ్ ప్రేమకథ అనూహ్య మలుపు తిరిగింది. తన భార్య రాధికకు ఆమె ప్రియుడు వికాస్‌తో ఇటీవలే బబ్లూ పెళ్లి చేయించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఏదైనా ప్రాణహాని తలపెడుతుందనే భయంతో బబ్లూ తన భార్యను ఆమె ప్రియుడికే కట్టబెట్టాడు. అయితే రాధికకు రెండో భర్త వికాస్ తల్లి షాకిచ్చింది. రాధికను తిరిగి అతడి మొదటి భర్త బబ్లూకే అప్పగించింది. రాధికకు రెండో పెళ్లి చేశాక, తన వల్ల ఆమెకు పుట్టిన ఇద్దరు పిల్లల పెంపకం బాధ్యతలను బబ్లూయే తీసుకున్నాడు. రాధిక తన ఇద్దరు పిల్లలను బబ్లూ వద్దే వదిలేసి రెండో భర్త వికాస్‌తో వెళ్లిపోయింది.

**రాధిక భర్త, పిల్లల క్షోభ గురించి ఆలోచించి!**

"రాధిక భర్త, అతడి పిల్లల మానసిక క్షోభ గురించి ఆలోచించి, నేను చలించిపోయాను. అందుకే మొదటి భర్త బబ్లూ దగ్గరికి వెళ్లిపొమ్మని రాధికకు తేల్చి చెప్పాను" అని వికాస్ తల్లి వెల్లడించింది. ఈ విషయంపై కటార్‌జాట్ గ్రామంలో మళ్లీ పంచాయతీ జరిగింది. బబ్లూ తన భార్య రాధికను చూసుకుంటాడని గ్రామ పెద్దల సమక్షంలో ప్రకటించాడు. వారి ఎదుట ప్రమాణం చేసిన తర్వాత రాధికను బబ్లూ తిరిగి స్వీకరించాడు. భవిష్యత్తులో రాధికకు ఏదైనా ప్రమాదం జరిగితే, దానికి తానే బాధ్యత వహిస్తానని హామీ ఇచ్చాడు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వికాస్ తల్లి గొప్ప మనసు గురించి అంతటా చర్చ జరుగుతోంది.



# బీఆర్ఎస్ మెడకు కంచ గచ్చిబౌలి భూముల వివాదం!

- **అసలు దోషి బీఆర్ఎస్? మౌనంగా బీజేపీ!**
- **ఇప్పుడు స్థల రక్షణ పేరుతో విమర్శలు, ధర్నాలు**
- **2017లో మై హోం కంపెనీకి 50 ఎకరాలు**
- **ప్లాట్లు అమ్ముకునేందుకు 100 ఫీట్ల రోడ్డు!**

**హైదరాబాద్ ఏప్రిల్ 01(ప్రజాస్వరం):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని అనుకుని ఉన్న 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూముల విషయం కొత్త మలుపు తిరుగుతున్నది. ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రతిపక్ష బీఆరెస్, బీజేపీ తీవ్రస్థాయిలో విమర్శలు, ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే.. ఈ భూముల అమ్మకాల విషయంలో అసలు దోషి బీఆరెస్సే నన్న వాదనలు వినిపిస్తున్నాయి. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల విలువైన భూమి యూనివర్సిటీకి చెందినదని, వేలం పాటలో విక్రయించవద్దని విద్యార్థులతో పాటు బీఆర్ఎస్, బీజేపీ ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. ఎటువంటి పంచాయితీ లేని భూములపై రెండు పార్టీలు విద్యార్థులతో రాజకీయం చేస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు ప్రతి విమర్శలకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వ వాదనల ప్రకారం.. తాజాగా చోటు చేసుకున్న భూ పంచాయితీలో తెరమీదకు సెంట్రల్ యూనివర్సిటీ పేరు రాగా, తెర వెనక సూత్రధారులు, పాత్రదారులు, కుట్రదారులు చేతులు కలిపి వివాదం రాజేస్తున్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రియల్ ఎస్టేట్ మాఫియాను పెంచిపోషించిన వాళ్లే ఈ గొడవలకు దిగుతున్నారని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. ఈ కుట్రలను తెలంగాణ సమాజం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెబుతున్నాయి. సెంట్రల్ యూనివర్సిటీకి 2,500 ఎకరాల భూమి సర్వే నంబర్ 25లో ఉంది. ఇందులో రెండు బిట్లు ఉండగా, ఒక బిట్‌ను ఐఎంజీ భారత్ అనే సంస్థకు కేటాయించారు. 2005లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూ కేటాయింపును రద్దు చేసింది. రద్దులపై సదరు సంస్థ కోర్టును ఆశ్రయించగా, అప్పటి నుంచి వివాదం నడుస్తోంది. ఈ మధ్యే తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు రావడంతో బహిరంగ మార్కెట్ లో వేలం వేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ అంశాన్ని పక్కనబెడితే, దీన్ని తమకు అనుకూలంగా మలుచుకోవాలని బీఆర్ఎస్, బీజేపీ ప్రయత్నాలు మొదలు పెట్టాయని కాంగ్రెస్ ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. 2014లో ప్రత్యేక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ గుట్టు చప్పుడు కాకుండా భూములను తనవాళ్లకు కట్టబెట్టే పనులకు శ్రీకారం చుట్టిందని సమాచారం. ఈ భూములపై మై హోం కంపెనీ అధినేత జూపల్లి రామేశ్వర్ రావు కన్నుపడిందని అంటున్నారు. ఈ భూములపై వివాదం నడుస్తుండగానే ఏమాత్రం పట్టించుకోకుండా 50 ఎకరాల భూమి వివాదం రామేశ్వర్ రావు దృష్టికి వచ్చిందని తెలుస్తున్నది. వెంటనే ఆయన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ముందు పెట్టారు. ఏమాత్రం ఆలోచించకుండా కేటీఆర్ రంగప్రవేశం చేసి ఆ 50 ఎకరాల పంచాయతీని సెటిల్ చేసి రామేశ్వర్ రావు పరం చేశారని చెబుతున్నారు. ఈ భూమిలోనే మై హోం విహంగ పేరుతో బహుళ అంతస్తుల భవనం నిర్మాణం పూర్తయింది కూడా. ఈ బహుళ అంతస్తుల భవనం కోసం ఆనాటి మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ వంద పీట్ల రోడ్డు కూడా వేయించారు. ఇంతటి విలువైన భూములను మై హోం సంస్థ యజమాని జూపల్లి రామేశ్వర్ రావుకు ధారాదత్తం చేసినప్పుడు, బహుళ అంతస్తుల భవనాలు నిర్మించి వేల కోట్ల రూపాయలు కూడబెట్టుకున్నప్పుడు కేటీఆర్‌కు, కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డికి తెలియదా అని ప్రభుత్వ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. అవి సెంట్రల్ యూనివర్సిటీ భూములు అని, భవనాల రాకతో పర్యావరణానికి హాని కలుగుతుందని, వన్యప్రాణులకు ప్రమాదం వాటిల్లుతుందని గ్రహించలేకపోయారా? అని ప్రభుత్వ పెద్దలు లేవనెత్తుతున్నారు. ఈ విషయంలో రెండు పార్టీలు రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తున్నాయో తెలియడం లేదు. జూపల్లి రామేశ్వర్ రావు మై హోం విహంగ నిర్మాణం చేస్తున్నప్పుడు లేవని గొంతులు ఇప్పుడు ఎందుకు లేస్తున్నాయో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇవి ప్రభుత్వ భూములని తీర్పు ఇచ్చిన తరువాత కూడా బీఆర్ఎస్ బాటలో బీజేపీ ఎందుకు నడుస్తున్నదని ప్రశ్నించారు. ఇక్కడే కుట్రకోణం దాగి ఉంది. గతంలో 50 ఎకరాలను కేటాయించిన విధంగానే ఈ 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములను ఏదో విధంగా రామేశ్వర్ రావుకు దక్కాలనే ముందుచూపుతో రెండు పార్టీలు కూడబలుక్కుని ధర్నాలకు దిగాయని అంటున్నారు. ఇప్పటికైనా మై హోం విహంగ నిర్మాణాలను కూల్చివేయాలనే డిమాండ్ చేసే దమ్ము, ధైర్యం కేంద్ర మంత్రులు బండి సంజయ్,




## నాగుపాములతో సహవాసం చేస్తున్న పోలీసులు..

**మద్దూరు ఏప్రిల్ 01(ప్రజాస్వరం):** ప్రజల రక్షణ కొరకు అనునిత్యం పాటుపడే పోలీసులకు పాములతో రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్దూరు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తు క్వార్టర్స్ లో ఉండే పోలీసులకు అనునిత్యం విషసర్పాలు ఇండ్లలోకి వస్తుండడంతో భయం భయంతో కాలం వెళ్లదీస్తున్నారు. మంగళవారం స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కుందారం వెంకటేష్ ఇంటి ముందర నాగుపాము పడగవిప్పి బుసలు కొట్టుతుండడంతో కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. రోడ్డున వెళ్లే వాహనదారులు వచ్చి పామును చంపడంతో ఊపిరి పీల్చుకున్నారు. గతంలో కూడా చాలాసార్లు పాములు వచ్చాయని, అనునిత్యం భయం భయంతో ఉంటున్నామని తెలిపారు.



# వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా కొత్తగడి రెసిడెన్షియల్ స్కూల్..

**వికారాబాద్ ఏప్రిల్ 01(ప్రజాస్వరం):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్తగడి రెసిడెన్షియల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. ఒకప్పుడు విద్య, క్రీడల పట్ల మంచి పేరు తెచ్చుకున్న ఈ పాఠశాల, ప్రిన్సిపాల్ గా సాయిలత టీచర్ వచ్చినప్పటి నుంచి వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది అని చెప్పాలి. ఆమధ్య ఈ పాఠశాలలో చదివే ఓ విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన జిల్లా కేంద్రంలో సంచలనం అయింది. ఆ తర్వాత ఒకేసారి పాఠశాల విద్యార్థులందరికీ జాండీస్ రావడంతో తెలంగాణ రాష్ట్రంలో ఈ పాఠశాల పేరు చర్చనీయాంశం అయింది. ఇంత జరిగినా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతోనే ఈ పాఠశాలలో ప్రిన్సిపల్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ నియంతలా గా వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యనే 10వ తరగతికి చెందిన తబిత అనే విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఇద్దరు కూడా నన్ను అవమానించారనే మనస్థాపంతో ఆత్మహత్య ప్రయత్నం చేసింది. అదృష్టం కొద్దీ ఆ విద్యార్థిని కాళ్లకు గాయాలతో బయటపడింది. ఇంత జరిగినా పాఠశాల ప్రిన్సిపాల్ సాయిలత తీరులో ఎలాంటి మార్పు రావడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**విద్యార్థులపై ప్రిన్సిపాల్ సాయి లత బూతు పురాణం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో..**

ఈమధ్య ముగ్గురు విద్యార్థులు ఎలాంటి అనుమతి లేకుండా గేటు దాటి బయటకు వెళ్లినట్లు తెలుస్తుంది. ఈ విషయం ఆలస్యంగా తెలుసుకున్న ప్రిన్సిపాల్ ఆ ముగ్గురిని తన స్టాఫ్ రూమ్ కి పిలిచి బూతు పురాణం మొదలు పెట్టింది. తనకు ఇష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడుతూ.. వారిని వారి కుటుంబాన్ని చిన్నచూపు చేసేలా మాట్లాడడంతో విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకున్నారు. మీరు




పొలాల్లో కలవడానికి తప్ప దేనికి పనికి రారని, మీకు చదువు వస్తుంది అనుకోవడం మీ భ్రమ అంటూ వారి పెంపకం పట్ల తల్లిదండ్రులను సైతం దూషించారు. మీ తల్లిదండ్రులకు సిగ్గు శరం లేదు అనేలా బూతులు మాట్లాడడంతో విద్యార్థులకు కన్నీళ్లు పెట్టుకున్నారు. గతంలో నాగర్ కర్నూల్ జిల్లా, తెల్కపల్లి గురుకుల పాఠశాలలో పనిచేసిన ప్రిన్సిపాల్ సాయిలత అక్కడ కూడా అనేక ఆరోపణలు ఎదుర్కొన్నారని తెలుస్తుంది.

ఆతరువాత పనిష్మెంట్ కింద అందోల్ అక్కడి నుంచి కొత్తగడి రెసిడెన్షియల్ పాఠశాలకు వచ్చినట్లు తెలుస్తుంది. ఇంత జరిగినా ప్రిన్సిపల్ తీరులో మాత్రం ఎలాంటి మార్పు లేదు. చదువు చెప్పాల్సిన పిల్లల జీవితాలతో ఆడుకుంటూ వారు ఆత్మహత్య చేసుకునేలా ఒక డిక్టేటర్ టార్చర్ చేస్తుందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆమె చేసిన తప్పులను విద్యార్థులు బయటకు చెప్పాలని చూస్తే టీసీ ఇచ్చి పంపిస్తాను అంటూ బెదిరిస్తున్న పరిస్థితి. దాంతో విద్యార్థులు ఏం చేయాలో అర్థం కాక నరకయాతన అనుభవిస్తున్నారని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పందించి తన పై సస్పెన్షన్ వేటు వేసి మా పిల్లల జీవితాలను కాపాడాలని కోరుతున్నారు.

# సీపీఐ(ఎం) తెలంగాణ కీలక నిర్ణయం

**తెలంగాణ బ్యూరో ఏప్రిల్ 01(ప్రజాస్వరం):**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూముల వేలం ఆపాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా బుధవారం రాష్ట్ర వ్యాప్త నిరసనలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఆందోళనలో పోలీసుల దౌర్జన్యాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. యూనివర్సిటీ భూములు యూనివర్సిటీకే చెందాలని, భవిష్యత్ తరాలకు అవసరమని ఆందోళన చేస్తుంటే వారి మీద అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు. ఈ ఘటనలో నవీన్ అనే ఎస్ఎఫ్ఐ విద్యార్థిని, మరో విద్యార్థిని జైలుకు పంపించారని, మిగతా విద్యార్థులను అరెస్టులు చేస్తున్నారని ఇదెక్కడి న్యాయం అని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రశ్నించారు. ఇప్పటికైనా 400 ఎకరాల భూమి వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని, అక్కడ 144 సెక్షన్ , విద్యార్థుల మీద నమోదు చేసిన అక్రమ కేసులు రద్దు చేసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాపితంగా సీపీఐ(ఎం) నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసినటువంటి వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తమ నిరసనలు



కొనసాగుతాయని జాన్‌వెస్లీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలతో పాటు, ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్యం కొనసాగుతుందని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తాము నిరసన చేస్తే కూడా తట్టుకోలేక పోతున్నారన్నారు. పోలీస్ నిర్బంధాన్ని పెంచడం, అరెస్టులు చేయడం, అరాచకాలకు పాల్పడడం సరికాదని ఈ చర్యలను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నదని జాన్ వెస్లీ అన్నారు.

# కంచె గచ్చిబౌలి భూములపై తక్షణమే నివేదిక పంపాలి : కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ ఆదేశం

**తెలంగాణ బ్యూరో ఏప్రిల్ 01(ప్రజాస్వరం):** కంచె గచ్చిబౌలి భూములపై తక్షణమే నివేదికను పంపాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ సంబంధిత శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ బీజేపీ ఎంపీలు బండి సంజయ్ కుమార్, డీకే అరుణ, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జి.నగేశ్, రఘునందన్ రావు ఆయనను కలిసి వినతి పత్రం సమర్పించారు. కంచె గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకొని 400 ఎకరాల పర్యావరణ, హెరిటేజ్ భూములను కాపాడాలని కోరారు. హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణ సమతుల్యతకు కంచె గచ్చిబౌలి భూములు ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. అనేక రకాల ఔషధ మొక్కలు, వివిధ పక్షి జాతులతో ఆ ప్రాంతమంతా అలరారుతోందన్నారు. ఇంతటి విలువైన భూములను రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ గా మార్చి వేల కోట్లు దండుకోవాలని చూస్తోందన్నారు. హెచ్ సీయూ విద్యార్థులతోపాటు యావత్ హైదరాబాద్ ప్రజలంతా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకుని ఆ భూములను పరిరక్షించాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ కంచె గచ్చిబౌలి భూములపై తక్షణమే నివేదిక ఇవ్వాలని అటవీ, పర్యావరణ శాఖ అధికారులను ఆదేశించారు. నివేదిక అందిన తరువాత తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# ఎల్ఆర్ఎస్ వివరాలు వెల్లడించిన అధికారులు.

- **ఎంత ఆదాయం వచ్చిందో తెలిస్తే షాక్ అవుతారు.**
- **ఎల్ఆర్ఎస్ ద్వారా వెయ్యి కోట్లు దాటిన ఆదాయం**

**హైదరాబాద్ ఏప్రిల్ 01(ప్రజాస్వరం):** లేఅవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాయితీ గడువు సోమవారం ముగిసింది. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను అధికారులు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులకు చెందిన భూములను రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వెయ్యి కోట్లు ఆదాయం వచ్చినట్లు మున్సిపల్ శాఖ వెల్లడించింది. మొత్తం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, ఇప్పటి వరకు పరిష్కారమైన దరఖాస్తులు తదితర వివరాలు తెలియచేసింది.

రాష్ట్రంలోని 154 మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 15,27,859 ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులు ఉండగా వాటిలో 15,894 ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులను వివిధ కారణాలతో ప్రభుత్వం తోసిపుచ్చింది. ఇప్పటికే 6,87,428 ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులు ప్రాసెస్ అయ్యినట్లు తెలిపింది. ఇప్పటికీ 8,65,601ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులు పెండింగ్ ఉన్నట్లు పేర్కొంది. ఇప్పటి వరకు ఫీ చెల్లించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు కేవలం 2,06,560 మాత్రమేనని వెల్లడించింది. అదే విధంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేసి 58,032 మందికి ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చినట్లు వివరించింది.

**తిరస్కరణకు గురైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు : 15,89**
**ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు : 6.87 లక్షలు**
**ఎల్ఆర్ఎస్ ఫీజు పెండింగ్ ఉన్న దరఖాస్తులు : 8.65 లక్షలు**
**ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు : 2.6 లక్షలు**
**ప్రొసీడింగ్స్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు : 58,032**



# కేసారం గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేసిన కాంగ్రెస్ నాయకులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01(ప్రజాస్వరం):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో కోట్రాస్, సిసి రోడ్డు, సోమవారం సరదా నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ, చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, డైరెక్టర్ శ్రీరామ రెడ్డి, కేసారం గ్రామ మాజీ సర్పంచ్ చెన్నయ్య, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , పామేనా నరసింహులు,ఆధ్వర్యంలో సోమవారం, సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంతోష్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తొంట రాంచందర్, కేసారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆశమ్మ గారి తిరుపతిరెడ్డి, రామచంద్ర రెడ్డి, మంగలి శేఖర్, తెలుగు వెంకటయ్య, కారోబార్ చాకలి నరసింహులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,



# బాలీవుడ్ లో కొత్త వారికి అవకాశం ఇవ్వడం లేదు'



# నిరాశ పరిచిన 'రాబిన్ హుడ్' మూవీ కలెక్షన్స్

టాలీవుడు యంగ్ హీరో నితిన్, అందాల తార శ్రీలీల జంటగా నటించిన చిత్రం రాబిన్ హుడ్. వీరి కాంబినేషన్లో ఆల్రెడీ 'ఎక్స్ట్రా' అనే సినిమా వచ్చింది. ఇది రెండో సినిమా కావడం. 'ఛలో' 'భీష్మ' వంటి హిట్లు ఇచ్చిన వెంకీ కుడుముల ఈ సినిమాకు దర్శకుడు. 'మైత్రి మూవీ మేకర్స్' బ్యానర్ పై వై.రవిశంకర్, నవీన్ ఎర్నేని ఈ చిత్రాన్ని నిర్మించారు. డేవిడ్ వార్నర్ ఈ సినిమాలో చిన్న కామియో చేయడంతో అందరి దృష్టి ఈ సినిమాపై పడింది అని చెప్పాలి. వెన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్ కూడా ఈ సినిమాలో కీలక పాత్రలు చేశారు. మార్చి 28న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి రోజు పర్వాలేదు అనిపించుకునే టాక్ తెచ్చుకుంది. కానీ బాక్సాఫీస్ వద్ద ఓపెనింగ్స్ ఓపెనింగ్స్ మాత్రం ఆశాజనకంగా లేవు. వీకెండ్ కి కనీసం 30 శాతం రికవరీ కూడా సాధించలేకపోయింది ఈ సినిమా. రాబిన్ హుడ్ చిత్రానికి రూ.28 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగింది. ఈ సినిమా బ్రేక్ ఈవెన్ కావాలంటే రూ.28.5 కోట్ల షేర్ ను రాబట్టాలి. కానీ 3 రోజుల్లో ఈ సినిమా కేవలం రూ.4.86 కోట్లు షేర్ ను మాత్రమే రాబట్టింది. గ్రాస్ పరంగా రూ.9.6 కోట్లు కలెక్ట్ చేసింది.




హిందీ చిత్ర పరిశ్రమలో గతకొన్ని రోజులుగా సొంత ఇండస్ట్రీపై చాలా మంది సెలబ్రీటీలు అవాక్కులు చెవాక్కులు పేల్చుతున్నారు. బాలీవుడ్‌లో మార్పులు రావాలంటూ పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. అలాగే దక్షిణాది చిత్ర పరిశ్రమలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.
తాజాగా నటి రిచా చద్దా కూడా హిందీ చిత్ర పరిశ్రమ గురించి మాట్లాడారు. బీటౌన్‌లో కొత్త వారికి అవకాశాలు రావని అన్నారు. తాజాగా నిర్మాతగా మారిన ఈ నటి బీటౌన్‌పై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "నేను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు అవకాశాల కోసం ఎన్నో ప్రయత్నాలు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు సోషల్ మీడియా ఉంది. సులభంగా గుర్తింపు సొంతం చేసుకోవచ్చు. కానీ, బాలీవుడ్‌లో కొత్త హీరోయిన్‌లకు అవకాశాలు మాత్రం రావడం లేదు. అగ్ర దర్శక నిర్మాతలు కూడా మూస పద్ధతిలోనే హీరోయిన్‌లను ఎంపిక చేసుకుంటారు. ఇందులో మార్పు రావాలి. సినిమాలు తెరకెక్కించే విషయంలోనూ బాలీవుడ్ మారాలి. ఎవరైనా పెద్ద స్టార్ సినిమా ఫ్లాప్ అయినప్పుడు అందరూ జాగ్రత్త పడతారు. సినిమాల్లోని ఐటెమ్ సాంగ్, యాక్షన్ సన్నివేశాల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎప్పుడూ కొత్తగా ప్రయత్నిస్తే ఈ అవసరం ఉండదు కదా!. మనముందు ఇప్పటికే ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. వాటిని చూసి కూడా మారలేకపోతున్నాం. దక్షిణాది సినిమాలు ఆదరణను దక్కించుకుంటున్నాయి. వాళ్లు ప్రేక్షకులకు నచ్చేలా సినిమా తీయడంలో విజయం సాధించారు. వారిని చూసి మనం నేర్చుకోవచ్చు" అని అన్నారు.



# వర్కౌట్ కాదు.. వద్దని నిరాశపరిచారు!

హా.. హా.. హాసిని అనే డైలాగ్ తలచుకోగానే మనకు వెంటనే గుర్తుకు వచ్చే హీరోయిన్ పేరు పేరు జెనీలియా. 'బొమ్మరిల్లు' సినిమాతో తెలుగు ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. ఆ తర్వాత కూడా ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో ఆమె నటించి మెప్పించారు. పెళ్లి తర్వాత అటు బాలీవుడ్, ఇటు టాలీవుడ్‌లోనూ ఆమె సినిమాలకు బై చెప్పారు. సుమారు 10 ఏళ్ల విరామం తర్వాత 'వేద్'లో యాక్ట్ చేసి విజయాన్ని అందుకున్నారు. 'మజిలీ' చిత్రానికి మరాఠీ రీమేక్‌గా వచ్చిన చిత్రమిది. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. ఇన్నేళ్ల పాటు విరామం తీసుకోవడానికి గల కారణాన్ని చెప్పారు. మళ్లీ సినిమాల్లోకి రావాలని అనుకున్నప్పుడు తెలిసిన వాళ్లు ఎవరూ ప్రోత్సహించలేదన్నారు. "కెరీర్ పరంగా సక్సెస్ లేదా ఫెయిల్యూర్‌కు నేను ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వను. జయాపజయాలు మన జీవితంలో భాగమే. కాబట్టి, వాటి కంటే కూడా, మనం ఎలా జీవితాన్ని కొనసాగిస్తున్నామనేది ముఖ్యంగా భావిస్తా.. ఒక నటిగా దాదాపు ఆరు భాషల్లో యాక్ట్ చేశా. పిల్లలు పుట్టిన తర్వాత యాక్టింగ్‌కు దూరం కావాలనిపించింది. ఇటీవల తిరిగి కమ్ బ్యాక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నప్పుడు తెలిసిన వాళ్లెవరూ ప్రోత్సహించలేదు. 'పదేళ్ల తర్వాత తిరిగి సినిమాల్లోకి వస్తున్నావా? ఇది ఏమాత్రం వర్కౌట్ కాదు' అని నిరాశ పరిచారు. ధైర్యం చేసి సినిమాల్లోకి తిరిగి వచ్చా. రితేశ్‌తో కలిసి నటించిన 'వేద్' మంచి విజయాన్ని అందుకుంది. కాబట్టి అన్ని విషయాల్లో ఇతరులను నమ్మడానికి లేదు" అని జెనీలియా అన్నారు. ఈ పదేళ్ల కాలంలో తన గురించి, పిల్లలు, కుటుంబం గురించి మాత్రమే తాను ఎక్కువగా దృష్టి పెట్టానని వివరించారు.



# మరోసారి డేటింగ్ లో మలైకా అరోరా..?

బాలీవుడు అందాల భామ మలైకా అరోరా స్టన్నింగ్ ఫోటోస్ తో సామాజిక మాధ్యమాల్లో యువకులకు పిచ్చెక్కిస్తుంది. తర్వాత డేటింగ్ వ్యవహారం గుర్తొస్తుంది. ఎందుకంటే హీరో సల్మాన్ ఖాన్ తమ్ముడు అర్బాజ్ ఖాన్ పెళ్లి చేసుకున్న ఈమె.. దాదాపు 19 ఏళ్ల తర్వాత విడాకులు ఇచ్చేసింది. కొన్నాళ్లకు తన కంటే చిన్నవాడైన అర్జున్ కపూర్ తో ప్రేమలో పడింది. మూడు నాలుగేళ్ల పాటు అర్జున్-మలైకా తెగ తిరిగారు. టూర్లకు కూడా కలిసి వెళ్లారు. పెళ్లి ఏమైనా చేసుకుంటారేమో అని అందరూ అనుకుంటున్న టైంలో విడిపోయి షాకిచ్చారు. ప్రస్తుతానికైతే మలైకా ఒంటరిగానే ఉంటోంది. అలాంటిది ఇప్పుడు ఈమె మరోసారి ప్రేమలో పడిందనే వార్తలు వినిపిస్తున్నాయి. చెన్నై-రాజస్థాన్ జట్ల మధ్య ఆదివారం రాత్రి గౌహతిలో ఐపీఎల్ మ్యాచ్ జరిగింది. దీనికి హాజరైన మలైకా.. లంక మాజీ క్రికెటర్ కుమార సంగక్కర పక్కన కూర్చుని కనిపించింది. దీంతో వీళ్లిద్దరూ డేటింగ్ లో ఉన్నారా అంటూ బాలీవుడ్ మీడియా ఉదయం నుంచి తెగ ఉదరగొట్టేస్తుంది. మరోవైపు మలైకా సన్నిహితులు మాత్రం.. అనుకోకుండా పక్కన కూర్చున్నంత మాత్రం డేటింగ్ అనేస్తారా అని అంటున్నారు. అంటే డేటింగ్ కామెంట్స్ అన్ని గాసిప్స్ అనమాట.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999